# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.09.07.2025.

## ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు.

**నగరంలో పెంచిన ముమ్మర గస్తీ, అనుమానిత వ్యక్తుల మరియు నెంబర్ లేని వాహనాల గుర్తింపు, అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఏర్పాటు.**

ప్రజలకు భద్రత మరియు మేము ఉన్నామన్న భరోసా కల్పిస్తూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసి ఎక్కడా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టడి చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి రోజూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలను, పోలీసు వాహనాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహనాల తనిఖీలు, లాడ్జ్ లు, హోటల్లు, మరియు నిర్జన ప్రదేశాలలో తనిఖీలు నిర్వహిస్తూ అణువణువూ క్షుణ్ణంగా సోదాలు నిర్వహించడం జరుగుతుంది.

ఈ నేపధ్యంలో ది.**08/09.07.2025** తేదీన రాత్రి సమయంలో ఎన్.టి.ఆర్.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలోని ముఖ్య ప్రదేశాలలో పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఆయా పోలీసు స్టేషన్ల ఎస్.హెచ్.ఓ.లు వారి వారి సిబ్బందితో కలిసి రాత్రి గస్తీ నిర్వహిస్తూ ఆర్.డి.ఓ. అధికారులతో కలిసి వాహన తనిఖీలను చేయడం, అనుమానిత వాహనధారులకు డ్రంక్ & డ్రైవ్ తనిఖీలు చేయడం జరిగింది.

ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందిస్తూ మరియు మేము ఉన్నామన్న భరోసా కలిగి ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవనం సాగించాలనే ముఖ్య ఉద్దేశంతో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజూ ముమ్మర గస్తీ నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలపాలపై అడ్డుకట్ట వేసేవిధంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా నెంబర్ లేని వాహనాలు, మద్యం, గంజాయి మరియు ఇతర మత్తుపదార్ధాల అక్రమ రవాణా పై పటిష్టమైన నిఘా ఏర్పాటులో బాగంగా ముఖ్య ప్రదేశాలలో లా & ఆర్డర్ అధికారులు మరియు సిబ్బంది ముమ్మరంగా వాహన తనిఖీలను నిర్వహించడం జరుగుతుంది.

★ ★ ★